

సహకార వారోత్సవాలు

ప్రజాశక్తి -నెల్లూరు :71వ అఖిల భారత సహకార వారోత్సవాలు పురస్కరించుకొని శనివారం కలెక్టరేట్ ఆవరణంలోని జిల్లా సహకార శాఖాధికారి కార్యాలయంలో 'వ్యాపార దక్షత, ఉద్యోగకల్పన, వైవిధ్యభరితీకరణలో సహకార సంఘాల పాత్ర' అన్న అంశంపై స్వయం సహాయక సంఘాల మహిళలకు సహకార సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో పాల్గొన్న డిసిఒ బి.గురప్ప మాట్లాడారు. పేదరిక నిర్మూలనలో, మహిళలలో ఆర్థిక సామాజిక సాధికారితను సాధించడంలో రాష్ట్రంలోని స్వయం సహాయక సహకార సంఘాలు ఎంతో ప్రాధాన్యతను సంతరించుకున్నాయన్నారు.జిల్లా ప్రాజెక్టు మేనేజరు కామాక్షి మాట్లాడుతూ సంఘాల పటిష్టతకు తీసుకోవాల్సిన చర్యలు, బుక్ కీపింగ్, స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులు విక్రయించడం తదితర అంశాలను వివరించారు. సంఘబంధం సహకార సంఘాల ప్రతినిధులు, డిసిఒ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నెల్లూరుపై ఇసుక వాహనాల దండయాత్ర..!

- నిత్యం ట్రాక్టర్లు, టిప్పర్ల గోల
- ట్రాఫిక్‌తో జనం విలవిల
- భయాందోళనలో విద్యార్థులు, ప్రజలు

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

ఉచిత ఇసుక విధానం కారణంగా వినియోగదారులకు ప్రయోజనం కలుగుతోంది. ప్రభుత్వ నిర్ణయం ప్రకారం చౌకగా ఇంటికే ఇసుక చేరుతోంది. మళ్లీ ఇసుక దొరుకుతుందో లేదో అన్నట్లు వందలాది ఇసుక ట్రాక్టర్లు, టిప్పర్లతో 24 గంటల చక్కర్లు కొడుతున్నాయి. ఇంటి నిర్మాణాలకు కాకుండా కొందరు ఇసుకను డంపింగ్ చేస్తున్నారు. ఇళ్లవద్ద, ఖాళీ స్థలాలు, ప్లాట్లు లెవలింగ్ అన్నింటికి ఇసుకను వినియోగిస్తున్నారు. ఇదంతా బాగున్నా నెల్లూరు నగరంపై ఇసుక వాహనాలు దండయాత్ర చేస్తున్నాయి. ఉదయం , సాయంత్రం విద్యార్థులు, ఉద్యోగస్తులు, కార్మికులు బయటకు రావాలంటే హడలిపోతున్నారు. స్పీడ్ లిమిట్ లేదు. రైట్.. రైట్ అంటూ గోలచేస్తున్నాయి. ఎక్కడికక్కడ ట్రాఫిక్ నిలిచి పోతోంది. పోలీసులు ట్రాఫిక్‌ను గాలికిదిలేసి, ప్రభుత్వ జిఒ ప్రకారం నడుచ కుంటున్నామంటూ చెబుతున్నారు. ప్రభుత్వ విధానాలు కొందరికి బాగున్నా.. మరికొందరికి ఇబ్బందులు తెచ్చిపెడ తున్నాయి.. రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేస్తోంది. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఐదు నెలలు గడిచింది. ఆగస్టు నెల 8న ఉచిత ఇసుక పాలసీ తీసుకొచ్చారు. ఇందులో అనేక ఇబ్బందులు తలెత్తాయి. టిడిపి నేతలు, కార్యకర్తలు ఇసుకను అడ్డంగా దోచుకుం టున్నారంటూ పెద్ద ఎత్తున విమర్శలు వచ్చిన విషయం తెలిసిందే. తరువాత టెండర్లు పిలిచారు. ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో టెండర్లు రద్దు చేసి, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉచిత ఇసుకను సరళం

నగరంలో ట్రాఫిక్ సమయంలో ఇసుక ట్రాక్టర్లు హడావుడి..

చేశారు. కోవూరు సుగర్‌ఫ్యాక్టరీ, పొటెరెడ్డిపాళెం, మినగల్లు, పడమటి కంభం పాడు, సంగం, పల్లెపాడు రీచ్‌లు, డంపింగ్ యార్డు నుండి ఇసుక తీసుకెళుతున్నారు. సీనరేజ్ కూడా తొలగించి కేవలం రవాణాఛార్జీలు మాత్రమే చెల్లిస్తున్నారు. పెన్నానది ఇసుకకు మంచి గిరాకీ ఉండడంతో ఇక్కడ నుండి జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఇసుక తీసుకెళుతున్నారు. గ్రావెల్, మట్టి ప్రియంగా మారింది. ఇసుక ఉచితంగా దొరకడంతో అందరూ ఇసుకపై పడ్డారు. కేవలం నిర్మాణానికే కాకుండా ఖాళీ స్థలాలు ఎత్తుచేసుకోవడం, సొంత స్థలాల్లో డంపింగ్ చేసుకోవడం, రియల్ ఎస్టేట్ వ్యాపారులు తమ ప్లాన్లను ఇసుకతో లెవల్ చేసుకుంటున్నారు. ఈ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున ఇసుక ట్రాక్టర్లు, టిప్పర్లలో తీసుకెళు తున్నారు. ఇది గృహ వినియోగదారులకన్నా రియల్ ఎస్టేట్ వ్యాపారులకు బాగా ఉపయోడ పడుతోంది. ఇసుక తీసుకెళ్లడంలో ఎవరూ అభ్యంతరం పెట్టడం లేదు. ఈ పేరుతో జరుగుతోన్న హడావుడికి జనం ఆందోళనకు గురవుతున్నారు..

నగరంపై ఇసుక వాహనాల దండయాత్ర..!

ఉచిత ఇసుక పేరుతో సాగుతోన్న హంగామా అంతా ఇంతా కాదు. ఇసుక తీసుకెళ్లడం ఎవరూ తప్పుపట్టడం లేదు. వాల్టా చట్టం ప్రకారం రాత్రి 6 ఉదయం 6 వరకు తవ్వకాలు నిషేధం. ప్రభుత్వం ఇచ్చిన జిఒ ప్రకారం సమయం లేకుండా పోయింది. 24 గంటలకు ఇసుక వాహనాలు నానా హడావుడి చేస్తున్నాయి. నెల్లూరు నగరంలో ఐదేళ్ల కాలంలో ట్రాఫిక్ విపరీతంగా పెరిగింది. ప్రధాన రహదారుల తోపాటు, అన్ని ప్రాంతాల్లో ఉదయం 8 నుండి 10 గంటలు, సాయంత్రం 5 నుండి 9 గంటల వరకు ట్రాఫిక్ రద్దీగా మారింది. విద్యార్థులు పాఠశాలలు, కళాశాలకు, ఉద్యోగస్తులు, కార్మికులు పనులకు వెళుతున్నారు. ఇసుక ట్రాక్టర్లు నెల్లూరు నగరంలోని అన్ని ప్రాంతాల్లో తిరుగుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల నుండి వస్తున్న ట్రాక్టర్ల డ్రైవర్లు, ఇక్కడ నిబంధనలు పట్టించుకోవడం లేదు. అతి వేగంతో వెళ తుండడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారు. ఎక్కడికక్కడ ట్రాఫిక్ నిలిచిపోతోంది. ట్రాఫిక్ గురించి మాట్లాడే పోలీసు అధికారులు ఆ విషయం మరిచిపోయారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం తాము ఏమీ చేయలేమని చెబుతున్నారు. నెల్లూరు నగరంలో ఇసుక తీసుకెళ్లే వాహనాలకు కొంత సమయం కేటాయించి, ప్రజలకు ఇబ్బం దులు లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వం ఈ విషయంలో ఆలోచన చేయకుంటే ప్రభుత్వానికి నగర ప్రజల నుండి వ్యతిరేకత కనిపిస్తోంది.

ధర్నా చేస్తున్న దృశ్యం

ఇళ్ల మధ్య ఉన్న మద్యం షాపును తొలగించాలి

ప్రజాశక్తి-నెల్లూరు :జనావాసాల మధ్య ఏర్పాటుచేసిన మద్యం షాపును తొలగించే వరకు తమ పోరాటం కొనసాగిస్తామని, జిల్లా అధికారులు ఈ సమస్యపై స్పందించి పరమేశ్వరి నగర వద్ద ఏర్పాటు చేస్తున్న మద్యం దుకాణం ఏర్పాటుకు ఇచ్చిన అనుమతులు రద్దు చేయాలని ప్రజాసంఘాలు డిమాండ్ చేశాయి. శనివారం 12వ రోజు ధర్నా కొనసాగింది. స్థానికులు చేస్తున్న ఈ నిరసనలో డివైఎఫ్ఐ, ఆవాజ్ ప్రజా సంఘాలు మద్దతు తెలిపాయి. డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రమణ, .ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ మాట్లాడారు. వెంటనే పరమేశ్వరి నగర్ లో ఏర్పాటు చేసిన మద్యం షాపును తొలగించాలన్నారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బీపీ నరసింహ, ఆవాజ్ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ రఫీ జిల్లా కమిటీ సభ్యులు ఎస్ఎం భాష, షేక్ రియాజ్, సయ్యద్ రవూఫ్, సభ్యులు సమీవుల్లా, అమాన్ స్థానిక మైనారిటీ నాయకులు జుబేర్, వెల్ఫేర్ పార్టీ నాయకులు జిలాని పాల్గొన్నారు.

రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ

26న కలెక్టరేట్ ఎదుట ధర్నా

ప్రజాశక్తి-నెల్లూరు

రైతాంగ సమస్యలకు ప్రభుత్వం పరిష్కారం చూపించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 26నకలెక్టరేట్ ఎదుట ధర్నా చేయనున్నట్లు రైతు, కార్మిక, ప్రజా సంఘాల ఐక్యవేదిక జిల్లా కమిటీ పిలుపు నిచ్చింది. శనివారం నగరంలోని డాక్టర్ శేషారెడ్డి విజ్ఞాన్ కేంద్రంలో సంయుక్త కిసాన్ మోర్చా పిలుపుమేరకు కేంద్ర కార్మిక సంఘాల ఐక్యవేదిక జిల్లా కమిటీ జిల్లా ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి రైతు సంఘం సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్ అధ్యక్షత వహించారు. పలువురు నాయకులు మాట్లాడుతూ డాక్టరు ఎం.ఎస్ స్వామినాథన్ రైతు కమిషన్ సిఫార్సు చేసిన విధంగా రైతాంగానికి సమగ్ర పంటల ఉత్పత్తి వ్యయానికి 50 శాతం కలిపి పండించిన పంటకు మద్దతు ధర చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె. అజయ్ కుమార్, జి నాగేశ్వరరావు, ఎఐటియుసీ శాన్వజ్, రామరాజు, ఆంజనేయులు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జే వెంకమరాజు, ఎం పుల్లయ్య, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మూల వెంకయ్య, పి శ్రీరాములు ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షులు ఎం గురునాథం ఆంధ్రప్రదేశ్ చేతి వృతిదారుల సంఘం నాయకులు గుంజి దయాకర్, కటికాల వెంకటేశ్వర్లు రైతు కూలీ సంఘం నాయకురాలు సునీత, సిపిఐ ఎంఎల్ నాయకులు రాంబాబు నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

గిరిజనుల సంక్షేమానికి కృషి

ప్రజాశక్తి-నెల్లూరు :గిరిజనుల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాయని, వాటిని అందిపుచ్చుకొని గిరిజనులు ఉన్నత స్థితికి ఎదగాలని రాష్ట్ర ఎస్‌టి కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ ఆకాంక్షించారు. శనివారం జిల్లా పర్యటనకు వచ్చిన ఆయన ఆయన నగరంలోని ఆర్ అండ్ బి అతిథి గహంలో విలేకర్లతో మాట్లాడారు. జిల్లాలో అత్యధికంగా యానాది కుటుంబాలు ఉన్నాయని, వారికి ఆధార్, రేషన్, ఓటర్ ఐడి కార్డులు, జనన ధ్రువీకరణ పత్రాలు లేవని తమ దృష్టికి తీసుకువచ్చారన్నారు.దీంతో సంక్షేమ ఫలాలు అందడం లేదన్నారు. జిల్లా పర్యటనలో తన దష్టికి వచ్చిన సమస్యలను కలెక్టర్ ఆనంద్ ను కలిసి వివరించి ,పరిష్కరించాలని కోరామన్నారు. ఈ సమావేశంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి పరిమళ, ఎస్‌టి నాయకులు పెంచలయ్య, ఎస్‌సి నాయకులు రఘు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్‌టి కమిషన్ సభ్యులు శంకర్

విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు

ప్రజాశక్తి-కందుకూరు : స్థానికగ్రంథాలయంలో శనివారం గ్రంథాల యాల పితా మహులు అయ్యంకి వెంకట రమణయ్య , నాగ భూషణం , డాక్టర్ ఎస్ ఆర్ రంగనాథన్ తదితర గ్రంధా లయ ఉద్యమకారులను స్మరించుకున్నారు. విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. టెలికం సబ్ డివిజనల్ ఇంజనీర్ ఎం మార్కండేయులు పాల్గొన్నారు. గ్రంథ పాలకురాలు ఎ నాగరజని , సిబ్బంది ఉన్నారు.

ఉలవపాడు: స్థానిక శాఖా గ్రంధాలయం ఉలవపాడు లో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో ౼గంగా శనివారం విద్యార్థులకు వివేకానంద జీవిత విశేషాలు అనే అంశం మీద వ్యాసరచన పోటీలు నిర్వహించారు. జరిగిందని గ్రంథపాలకులు డి.కోటేశ్వరావు ఉన్నారు.

వైసిపి నేతలను వేధిస్తున్నారు..

మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి :రాష్ట్రంలోనూ, సర్వేపల్లి నియోజకవర్గంలోనూ సోషల్ మీడియా కార్యకర్తలను, పార్టీ నేతలను టిడిపి నాయకులు వేధిస్తున్నారని, ఇది మంచి పద్ధతి కాదని వైసిపి జిల్లా అధ్యక్షులు మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం ముత్తుకూరు మండల కేంద్రంలోని ఆర్.ఆర్.కాలనీతో , బోడిస్వామి కండ్రిగ గ్రామాలలో ఆయన పర్యటించారు. అక్కడ ప్రజలతో కలిసి అనేక విషయాలు మాట్లాడారు. మీడియాతో మాట్లాడుతూ సోషల్ మీడియా కార్యకర్తలపై విచక్షణారహితంగా కేసులు బనాయించడం, పోలీస్ స్టేషన్ లకు తీసుకుని వెళ్లి కొట్టడం, జైళ్లకు పంపించడం దుర్మార్గమన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల స్వేచ్ఛకు, వాక్కు స్వాతంత్ర్యానికి భంగం కలిగించే విధంగా నిర్ణయాలు తీసుకోవడం బాధాకరమన్నారు.

కార్యకర్తలను పరామర్శిస్తున్న కాకాణి గోవర్ధన్‌రెడ్డి

రామ్మూర్తినాయుడు మృతికి సంతాపం

నెల్లూరు :సిఎం చంద్రబాబునాయుడు సోదరుడు, చంద్రగిరి నియోజ కవర్గ మాజీ ఎంఎల్ఎ నారా రామ్మూర్తి నాయుడు మృతి బాధాకరమని ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, సర్వేపల్లి ఎంఎల్ఎ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి సంతాపం తెలిపారు. . రామ్మూర్తి నాయుడుకు శ్రద్ధాంజలి ఘటిస్తూ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయులను పర్మినెంట్ చేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు :గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలల్లో అవుట్‌సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ నగరంలోని ఐటిడిఎ కార్యాలయం ఎదుట ఉపాధ్యాయులు శనివారం ధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలల టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రమణ, తార మాట్లాడారు. గిరిజన గురుకులంలో అవుట్‌సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు చాలీ చాలనీ జీతాలతో ఏళ్లతరబడి పనిచేస్తున్నారన్నారు. గిరిజన గురుకులాలు నడవడంలో తమ పాత్ర ఎంతో కీలకమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తమ ఉద్యోగాలకు భద్రత కల్పించే వరకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. మెగా డిఎస్‌సి గిరిజన గురుకుల సంక్షేమ పాఠశాలల్లో టీచర్ పోస్టులను మినహాయించాలని డిమాండ్ చేశారు.అనంతరం తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరుతూ వినతిపత్రాన్ని ఐటిడిఎ కార్యాలయ అధికారులకు అందజేశారు. ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలల ఔట్సోర్సింగ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు శ్రీనివాసులు, మహమ్మదా, శివయ్య, శ్రీనివాసరావు, సుభాని బేగం ఉన్నారు.

ధర్నా చేస్తున్న ఉపాధ్యాయులు

మాట్లాడుతున్న డిఎస్‌పి బాలసుబ్రమణ్యం , పక్కన కంచర్ల రామయ్య

ఘనంగా రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల ఆవరణంలో సబ్ జూనియర్ బాలబాలికల రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలను ప్రారంభించినట్లు జిల్లా కార్యదర్శి ఎస్‌కె అబ్దుల్ సలాం తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లా నుంచి క్రీడాకారులు 300 మంది ఈ పోటీలలో పాల్గొ న్నారు. పోటీలను కందుకూరు డిఎస్పీ సిహెచ్ వి సుబ్రహ్మణ్యం, ప్రకాశం కాలేజీ కరస్పాండెంట్ కంచర్ల రామయ్య , రాష్ట్ర టైక్వాండో కార్యదర్శి ఎల్.టి చంద్రమౌళి , జిల్లా అధ్యక్షులు ఉన్నం వీరాస్వామి, ఆక్స్ఫర్డ్ విద్యా సంస్థల చైర్మన్ పున్నం భాస్కర రావు, ప్రముఖ వ్యాపారవేత్త గోనుగుంట వెంకటేశ్వరరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు బంగారు పతకం సాధించిన క్రీడాకారులు ఈనెల 28 నుండి డిసెంబర్ 2 వరకు హర్యానాలో జరగబోవు జాతీయస్థాయి తైక్వాండ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ.ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా తమిళనాడు నుంచి నుండి రెఫరీలను పిలిపించారు.

నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి - గుడ్లూరు రూరల్ : చెరువులలో చేపలు వేసి పెంచుకునేందుకు వేలం పాట దక్కించుకున్న వారు ప్రభుత్వ నిబంధనలను విధిగా పాటించాలని పోట్లూరు పంచాయతీ కార్యదర్శి సిహెచ్ లక్ష్మీ లత పేర్కొన్నారు. శనివారం గుడ్లూరు మండలం, పోట్లూరు గ్రామంలోని పెద్దచెరువు, చిన్నచెరువులకు చెందిన చేపల వేలం పాటలను గ్రామస్తుల సమక్షంలో నిర్వహించారు. గ్రామానికి చెందిన పి శ్రీరాములు పెద్ద చెరువుకు రూ.85000/- చిన్న చెరువును రూ.41000/- లతో చలంచర్ల శ్రీనివాసులు వేలంలో దక్కించుకున్నట్లు కార్యదర్శి లక్ష్మీలత తెలిపారు. వచ్చే ఏడాది జూన్ 30వ తేదీ వరకు ఈ వేలం పాట కాల పరిమితి ఉంటుందని కార్యదర్శి తెలిపారు. వేలంలో సర్పంచ్ పులిపాటి ఈశ్వరయ్య ఉన్నారు.

వేలం తీరును గ్రామస్తులకు వివరిస్తున్న కార్యదర్శి లక్ష్మీలత

మినీ సెంటర్లను ప్రధాన సెంటర్లుగా మార్చాలి

అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్

ప్రజాశక్తి-నెల్లూరు :అంగన్‌వాడీ మినీ సెంటర్లను ప్రధాన సెంటర్లుగా మార్పుచేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. శనివారం కలెక్టరేట్ ఎదుట అంగన్‌వాడీలు ధర్నా చేపట్టారు. ఆ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సుజాతమ్మ, కార్యదర్శి రెహానా బేగం మాట్లాడారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్ననేపథ్యంలో 42రోజుల సమ్మెకాలం మినిట్స్ కాపీని అమలు చేయాలని, అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించేలా ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. పేద గర్భిణీలకు, బాలింతలకు, చిన్న పిల్లలకు అంగన్‌వాడీ మినీ వర్కర్స్ అనేక సేవలంది స్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో అంగన్‌వాడీ సెంటర్ నిర్వహణ, పనిభారం అధికమైందన్నారు. ఈ నేపథ్యంలో మినీ సెంటర్ లను మెయిన్ సెంటర్లుగా మార్పు చేయాలన్నారు. మెయిన్ వర్కర్లతో సమానంగా వేతనం అందజేయాలని డిమాండ్ చేశారు. అనంతరం డిఆర్ఒను కలిసి వినతిపత్రం అందజేశారు. ఏ.కామాక్షి, బి.రజని, ఎస్‌కె.మస్తానమ్మ, ఎం.దివ్య, ఎన్.వనజ, ఎస్‌కె సాహిదా పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్నఅంగన్‌వాడీలు

సాగునీటి సంఘాల ఎన్నికలపై సమీక్ష

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :మండల పరిషత్, కార్యాలయంలో శనివారం సాగునీటి సంఘాల ఎన్నికలపై ప్రత్యేక సమావేశం జరిగింది. 23న నిర్వహించే సాగునీటి సంఘాల ఎన్నికల నేపథ్యంలో ఇరిగేషన్ ఏయి జి మనోహర్ బాబు, ఇరిగేషన్, వ్యవసాయ, రెవిన్యూ సిబ్బంది, సచివాలయ డిజిటల్ సహాయకుల తో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పంచాయితీ కార్యదర్శులు వెలుగు రెవిన్యూ వ్యవసాయ ఇతర శాఖల అధికారులు, కోడూరు ఎంపీటీసీ కంజి నీలమ్మ, ముంగల దోరువు సర్పంచ్ చిట్టేటి కవిత ఎంపిటిసిలు పంచాయతీ సర్పంచులు ఉన్నారు.

మహిళా కండక్టర్‌కు పరామర్శ

ప్రజాశక్తి-కందుకూరు : మహిళ కండక్టర్‌పై పాశవికంగా దాడిచేసిన శిక్షించాలని సిపిఐ ప్రకాశం జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ తెలిపారు. బాధితురాలు సిహెచ్ సుభాషిని సిపిఐ, ఏఐటియుసి, ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కందుకూరు ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం పరామర్శించారు. కండక్టర్‌పై దాడిని వారు ఖండించారు. మహిళా కండక్టర్‌పై హరిబాబుని కఠినంగా శిక్షించాలన్నారు. సిపిఐ ప్రకాశం జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ వెంకట్రావు, ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు ఎస్ డి యాసిన్, నెల్లూరు జిల్లా సిపిఐ సహాయక కార్యదర్శి మాల కొండయ్య, కందుకూరు నియో జకవర్గం కార్యదర్శి బి సురేష్ బాబు, ఎస్టీయూ రాష్ట్ర నాయకులు సిహెచ్ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

సబ్‌స్టేషన్ వద్ద ధర్నా

ప్రజాశక్తి -సైదాపురం :ట్రూ అప్ ఛార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి డి.పి పోలయ్య డిమాండ్‌చేశారు. శనివారం సైదాపురంలోని విద్యుత్ సబ్-స్టేషన్ వద్ద జరిగిన ధర్నాలో ఆయన మాట్లాడారు. ప్రజలపై విద్యుత్ భారాలు మోపడం సరికాదన్నారు. ఐ.ఎఫ్.టి.యు జిల్లా నాయకులు కె.చెంగల్ రావు, ఎ.ఐ.కె.ఎం.ఎస్ జిల్లా నాయకులు పి. వెంకటయ్య, ఐ.ఎఫ్.టి.యు పి. వెంకటరమణయ్య, ఐ. కష్ణయ్య పాల్గొన్నారు.

జర్నలిస్టు సుధాకర్‌రావుకు సన్మానం

ప్రజాశక్తి - లింగసముద్రం :నిరంతరం తన కలంతో ప్రజా సమస్యలను ప్రభుత్వాధికారుల దష్టికి తీసుకొని వెళ్ళడమే కాకుండా, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం తన వంతుగా శ్రమిస్తున్న లింగసముద్రం మండలం సీనియర్ విలేకరి జడ సుధాకర్‌రావును సహచర జర్నలిస్టులు, ప్రజా పతినిధులు శనివారం లింగసముద్రంలో ఘనంగా సన్మానం చేశారు. జాతీయ జర్నలిస్టుల దినోత్సవం లో భాగంగా సుధాకర్ కు ప్రత్యేకంగా శాలువా కప్పి, పూలమాలవేసి సన్మానం చేశారు. పలువురు అభినందనలు తెలిపారు. గత రెండు దశాబ్దాలకు పైగా జర్నలిస్టుగా ఆయన అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి పూరిమిట్ల.బాల కోటయ్య, తిమ్మారెడ్డి పాలెం ఎంపిటిసి దగ్గు వెంకటేశ్వర్లు, సహచర జర్నలిస్టులు సిహెచ్ కొండలరావు,షేక్ కరీం తదితరులు ఉన్నారు.



సుధాకర్‌ను సన్మానిస్తున్న విలేకరులు, ప్రజాప్రతినిధులు

పలుకూరులో చైతన్య సదస్సు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు నియోజకవర్గ మాల ఉద్యోగుల సంఘ ఆధ్వర్యంలో జరిగే మాలల గ్రామాల చైతన్య సదస్సులలో భాగంగా 76వ చైతన్య సభ కందుకూరు మండలం పలుకూరు గ్రామం శనివారం జరిగింది. ఈ సభకు కటకం ప్రసాద్ అధ్యక్షత వహించగా ఉమ్మడి ప్రకాశం జిల్లా మాల ఉద్యోగుల సంఘ ఉపాధ్యక్షులు, కందుకూరు నియోజకవర్గ మాల ఉద్యోగుల సంఘ అధ్యక్షులు చిడితోటి శ్రీరాములు, సెక్రటరీలు దార్ల నరసింహం,పొనుగోటి రామారావు,కో -ఆర్డినేటర్ సంకూరి మాచర్ల ,గారు,వలేటివారిపాలెం కన్వీనర్ వలేటి మాలకొండయ్య పాల్గొని మాట్లాడారు.

రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం

ప్రజాశక్తి-నెల్లూరు :కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఊర్జ వీర్ పథకం కింద ప్రైవేటు ఎలక్ట్రీషియన్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ వి.విజయన్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఊర్జ వీర్ రిజిస్ట్రేషన్ చేసుకోవడం చాలా సులభతరం అని మొదటగా ఊర్జ వీర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను వివరించారు. రిజిస్ట్రేషన్ ఖర్చు రూ. 21 బ్యాంకు ఖాతా నుంచి చెల్లించాలన్నారు. ఎపి ఎనర్జీ ఎఫిషియన్సీ డెవలప్మెంట్(ఎపి సీడ్కో), కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ ఎనర్జీ ఎఫిషియన్సీ సర్వీసెస్ లిమిటెడ్ సంయుక్తంగా ఈ ఊర్జ వీర్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి త్వరలో ఈ పథకాన్ని ప్రారంభిస్తారన్నారు.

ఆటో కార్మిక సంఘం సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి-నెల్లూరు

నగరంలోని ఆటో కార్మిక సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం శనివారం చేపట్టారు. ఆత్మకూరు బస్టాండ్, ముత్తుకూరు గేట్, వి.ఆర్.సి, హరినాథపురం, స్టోన్ హౌస్ పేట, రైల్వే స్టేషన్, పూలే బొమ్మ సెంటర్ ప్రాంతాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తృత స్థాయిలో నిర్వహించారు. ఆటో కార్మిక సంఘం నగర కార్యదర్శి పి.మురళి,జిల్లా అధ్యక్షులు ఎం.వి.రాజా ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఆటో కార్మికుల జీవితాలపై ప్రభావం చూపే రవాణా రంగ చట్టాలపై చేసే పోరాటాల్లో కార్మికులందరూ విస్తతంగా పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఆటో కార్మిక సంఘం నాయకులు బాబురావు, నివాస్, రవీంద్ర, రాజా, జహీర్, కాలేషా ం పాల్గొన్నారు.



ఏకసభ్య కమిషన్‌ను రద్దు చేయాలి

ప్రజాశక్తి-కందుకూరు : ఎస్‌సి వర్గీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను విరమించుకోవాలని, మాజీ ఐఎఎస్ అధికారి రంజన్ మిశ్రాతో వేసిన ఏకసభ్య కమిషన్‌ను రద్దు చేయాలని అఖిలభారత మాల సంఘాల జెఎసి గౌరవాధ్యక్షుల పాలేటి కోటేశ్వరరావు డిమాండ్‌చేశారు. ఒక ఆధిపత్య కుల వ్యక్తి, దళితులను నిరంతరం హింస లకు గురి చేసే సామాజిక వర్గం వ్యక్తి మాలలకు తీవ్ర అన్యాయం చేస్తా డన్నారు. దీన్ని అఖిలభారత మాల సంఘాల జెఎసి తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. ప్రభుత్వం ఎక సభ్య కమిషన్‌ను రద్దు చేసిన వర్గీకరణ ప్రయత్నాలు మానుకోవాలని కోటేశ్వరరావు ప్రభుత్వానికి హితువుపలికారు.

'జనవాణి'ని సద్వినియోగం చేసుకోండి..

ప్రజాశక్తి-నెల్లూరు :డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు, టిట్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్ సూచన మేరకు నిర్వహిస్తున్న జనవాణి కార్యక్రమాన్ని పేదలు సద్వినియోగం చేసుకోవాలని జనసేన పార్టీ సీనియర్ నేత, కోర్ కమిటీ సభ్యుడు నూనె మల్లికార్జున యాదవ్ కోరారు. శనివారం స్థానిక గోమతి నగర్ లోని పార్టీ జిల్లా కార్యాలయంలో జనవాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా జనవాణి కార్యక్రమాన్ని వినూత్న రీతిలో నిర్వహిస్తున్నామన్నారు. వై రవి, పవన్, జనసేన నాయకులు, వీరమహిళలు, జిల్లా జనసేనర్టీ ఆఫీస్ ఇంచార్జి జమీర్ పాల్గొన్నారు.

కరాటే పోటీలలో చిన్నారుల ప్రతిభ

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :ఓ కారు డ్రైవర్ కుమారులు కరాటే పోటీల్లో రాణిస్తూ అందరి ప్రశంసలను అందుకొం టున్నారు. తమ ప్రతిభతో తమ గ్రామానికి జాతీయ స్థాయి లో గుర్తింపు తెచ్చారు. మండలంలోని తోటపల్లి పంచాయతీలోని మజారా గ్రామమైె న డక్కిలి వారిపాలెంకు చెందిన ప ర్వత అనిల్ దళిత కుటుంబానికి చెందిన నిరుపేద. టాక్సీ నడుపు కుంటూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్నాడు. అతనికి ఇద్దరు కుమారులు హేమంత్, జస్వంత్‌లు. తోటపల్లిగూడూరు జిల్ల పరిషత్ హైస్కూల్లో చదువుతు న్నారు. బాల్యం నుంచి క్రీడల పట్ల ఆసక్తి కనుభరుస్తున్న తన కుమారులకు తండ్రి అనిల్ ప్రోత్సాహం అందించాడు. ఈ మేరకు తన ఇద్దరు కుమారులకు అనిల్ హ నుమాన్ మార్షల్ ఆర్ట్స్ స్పోర్ట్స్‌కరాటే అకాడమీ-సింహపురిలో క్షణ ఇప్పించాడు. కరాటేలో ఈ ఇద్ద రు చూపుతున్న ప్రతిభను గుర్తించి మాస్టర్ అశోక్ వీరికి ప్రత్యేక శిక్ష ణ ఇచ్చారు. ఆ ఇద్దరు చిన్నారులు పాల్గొన్న ప్రతి టోర్నమెంట్‌లలో పతకాలు, వివిధ గ్రాండ్ చాంపియన్‌షిప్పులను కైవ సం చేసుకొన్నారు. వీ రు మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి క రాటే పోటీలలో అద్భుతంగా రాణిం చారు. ఈ నే పథ్యంలో ఈ నెల 9, 10 తేదీలలో తిరుపతి జిల్లాలో జరిగిన ఫస్ట్ ఓపె న్ సౌత్ ఇండియా కరాటే ఛాంపియ న్ షిప్-2024లో పాల్గొన్నారు. జాతీయ స్థాయి లో నిర్వ హించిన ఈ కరాటే పోటీల లో హేమంత్ (15) బంగారు, వెం డి, జస్వంత్ (13) వెండి, కాంస్య,పథకాలను సాధించారు. దీంతో ఆ చిన్నారులను గ్రామస్తులు అభినందిస్తున్నారు.



పేదలకు ఆహారం పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు :చేయి చేయి కలుపుదాం.. ఆపదలో ఉన్నవారిని ఆదుకుందాం అనే నినాదంతో మేక్ ఏ చేంజ్ సొసైటీ కందుకూరు వారి ఆద్వర్యంలో శనివారం కీ.శే.పబ్బిశెట్టి వెంకటేశ్వర్లు వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు వెంకట సురేష్ కోడలు అనూష, కుటుంబ సభ్యుల సహకారంతో కందుకూరు పట్టణ వీధుల్లో తిరుగుతూ ఉండే నిరాశ్రయులకు , ఊరి బయట ఉన్న పేదలకు ఆహారం పంపిణీ చేశారు. శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు రవ్వా శ్రీని వాసులు మాట్లాడారు. సురేష్ దంపతులకు ధన్యవాదములు తెలి పారు.

చేయి చేయి కలుపుదాం.. ఆపదలో ఉన్న వారిని ఆదుకుందాం అంటూ నిరంతరం పేదవారి అవసరాలను తీర్చే దిశగా శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ కందుకూరు వారి ఆధ్వర్యంలో సొసైటీ సభ్యులు, దాతల సహకారంతో గత మూడు రోజులుగా వర్షం కారణంగా చలికి ఇబ్బంది పడుతున్న పట్టణంలోని నిరాశ్ర యులకు దుప్పట్లు, వస్త్రాలను శనివారం పంపిణీ చేశారు. ఆల్ ఇండియా వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు మాట్లాడారు.

ఎరువుల దుకాణాలలో తనిఖీ

ప్రజాశక్తి-కందుకూరు :పట్టణ పరిధిలోని ప్రైవేటు విత్తన, ఎరువులు, పురుగు మందుల షాపుల్లో మండల వ్యవసాయాధికారి వి రాము ఆధ్వర్యంలో కావలి సహాయ వ్యవసాయ సంచాలకులు (ఎ డి ఎ) డాక్టర్ సి హెచ్ నాగరాజు శనివారం కూడ తనిఖీ చేసి,పరిశీలించారు. నాగరాజు మాట్లాడుతూ ప్రైవేటు డీలర్లు అందరూ షాపుల ముందు డీలర్ షాపు పేరు, లైసెన్సు నంబర్, అడ్రస్ బోర్డు విధిగా చూపించాలన్నారు.

వలేటివారిపాలెం : మండలం పరిధిలోని బడేవారిపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అన్ని ప్రైవేటు ఎరువులు, పురుగు మందుల షాపులను మండల వ్యవసాయాధికారి ఎం హేమంత్ భరత్ కుమార్ ఆధ్వర్యంలో కావలి సహాయ వ్యవసాయ సంచాలకులు (ఎ డి ఎ)డాక్టర్ సి హెచ్ నాగరాజు అన్ని పత్రాలను పరిశీలించి తనిఖీ చేశారు.

18న లింగసముద్రంలో ధర్నా : సిపిఎం

ప్రజాశక్తి-కందుకూరు :రాళ్లపాడు ప్రాజెక్టు ఆయకట్టు పరిధిలోని రైతుల సమస్యలను పరిష్కరించాలని సమస్యల నుకోరుతూ ఈనెల18న లింగ సముద్రం మండల కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సిపిఎం గుడ్లూరు, ఉలవపాడు ఏరియా కార్యదర్శులు జి వెంకటేశ్వర్లు, జివిబి కుమార్, రాళ్లపాడు పరిరక్షణ కమిటీ చైర్మన్ కాకుమాని మాధవరావు, శనివారం విజ్ఞప్తి చేశారు. వారు శనివారం విలేకర్లతో మాట్లాడారు. సోమశిల ప్రాజెక్టు నుంచి రాళ్లపాడు కు 1.5 టీఎంసీ నీటిని విడుదల చేయాలన్నారు. ఉత్తర కాలువలు వెడల్పు చేయా లని, రాళ్లపాడు ప్రాజెక్టు ఎడమ కాలువ ను పొడిగించి విశ్వనాథపురం, బ్రాహ్మణపల్లి, వి ఆర్ కోట, తూర్పు రాజ పాలెం, పోకూరు, శాఖవరం, జెడ్ ఉప్పల పాడు, మోపాడు మాచవరం లిఫ్ట్‌ల ద్వారా చెరువుల నింపాలని కోరారు.



మాట్లాడుతున్న నాయకులు

గిరిజన బతుకులు మారాలి

ప్రజాశక్తి-కొడవలూరు :గిరిజనులు ఆదివాసీల బతుకులు మారాలంటే విద్య తోనే సాధ్యమని ఎస్ టి కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ చెప్పారు. ఆయన శనివారం మండలంలోని చంద్రశేఖర పురం ఏకలవ్య పాఠశాలలో నెలకొన్న సమస్యలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల చదువుల పట్ల తల్లిదండ్రులు కూడా శ్రద్ధ వహించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల విద్య కోసం, సంక్షేమం కోసం వేల లక్షల కోట్లు ఖర్చు పెడుతుందన్నారు.

ఉద్యమకారులను స్ఫూర్తిగా తీసుకోవాలి

ప్రజాశక్తి-కొడవలూరు: ఉద్యమకారులను పూర్తిగా తీసుకొని జీవితంలో ఎదగాలని విద్యార్థిని విద్యార్థులకు కొడవలూరు లైబ్రరీయన్ కె. రాజేశ్వరి చెప్పారు. 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం గ్రంథాలయ ఉద్యమకారులైన అయ్యంకి .వెంకటరమణయ్య, పాతూరి నాగభూషణం గాడిచర్ల, ఎస్సార్ రంగనాథన్ల గురించి విద్యార్థిని విద్యార్థులకు వివరించారు.

గ్రంథాలయోద్యమంతోనే సమాజ చైతన్యం

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం: గ్రంథాలయోధ్యమం ద్వారా సమాజ చైతన్యం జరిగిందనే చారిత్రక సత్యాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలని బెజవాడ బుజ్జమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం.సుజాత అన్నారు. బుచ్చిరెడ్డిపాలెం శాఖా గ్రంథాలయంలో 57వ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా శనివారం గ్రంథాలయ ఉద్యమకారుల ఘన నివాళి కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేశారు.కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిణి కే.మంజులత, జిల్లా రిసోర్స్ గ్రూపు సభ్యులు, సాహితీవేత్త గండికోట సుధీర్ కుమార్,విద్యార్థులు పాల్గొన్నారు.

గీత కార్మికులను ఆదుకోవాలి

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం.: గీత కార్మికులకు ప్రభుత్వం అండగా నిలిచి అన్ని విధాల ఆదుకోవాలని కల్లు గీత కార్మికులు కోరారు.బుచ్చిరెడ్డిపాలెంలోని ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరావు కల్లుగీత కార్మికులతో శనివారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కల్లుగీత కార్మికులు మాట్లాడుతూ పాత పద్ధతిలోనే కల్లుగీత కార్మికులు ప్రమాదవశాత్తు మృతి చెందితే ప్రభుత్వమే ఎక్స్ గ్రేషియా అందించాలని వారు తెలిపారు. అనంతరం ప్రొహిబిషన్ కార్యాలయాన్ని పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. ఆయన వెంట సిఐ కిషోర్ సిబ్బంది ఉన్నారు.

పాత్రికేయుల సేవలు మరువలేనివి

ప్రజాశక్తి-కావలి: జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా ప్రజాస్వామ్యంలో పాత్రికేయ పాత్ర మరువలేనిదని బిసి ఐక్యత భవన్ రాష్ట్ర అధ్యక్షులు అద్దంకి ప్రభాకర్ రావు శనివారం పేర్కొన్నారు.కావలి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న కావలి న్యూస్ కార్యాలయంలో శనివారం సీనియర్ పాత్రికేయులు,పున్నమి దినపత్రిక నెల్లూరు జిల్లా బ్యూరో ఎస్.జయప్రతాప్ రెడ్డి,కావలి వార్తాపత్రిక ఇన్చార్జ్ వి.నాగేశ్వరావు,కావలి ఆంధ్రజ్యోతి ఇన్‌ఛార్జ్ ఎం.కోటేశ్వరరావు, కావలి ప్రజాశక్తి ఇన్చార్జ్ కె.నారాయణ లను ఘనంగా పట్టణంలోని పాత్రికేయులు శాలు వాలతో పూలమాలలతో సన్మానించారు.ఈ సన్మాన కార్యక్రమం సూర్య దినపత్రిక జర్నలిస్ట్ గర్రె వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా బీసీ ఐక్యత భవన్ రాష్ట్ర అధ్యక్షులు అద్దంకి ప్రభాకర్ రావు మాట్లాడుతూ జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా కావలి పట్టణంలోని సీనియర్ జర్నలిస్టులను ఘనంగా సన్మానించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు...కార్యక్రమంలో జర్నలిస్టులు బీసీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పాత్రికేయులను సన్మానిస్తున్న దృశ్యం

నీటి సంఘాల ఎన్నికలకు ఏర్పాట్లు సిద్ధం

ప్రజాశక్తి-వరికుంటపాడుస్థానిక స్త్రీ శక్తి భవనంలో తహశీల్దార్ హేమంత్ కుమార్ ఆధ్వర్యంలో నీటి సంఘాల ఎన్నికల సిబ్బందికి శిక్షణ జరిగింది. ఈ శిక్షణలో ఎన్నికల సమయంలో సిబ్బంది విధులు, బాధ్యతలపై సోమశిల ప్రాజెక్టు డీఈఈ శ్రీనివాస్ కుమార్ అవగాహన కల్పించారు. అనంతరం తహశీల్దార్ మాట్లాడుతూ గండిపాలెం ప్రాజెక్టు పరిధిలో ఈ నెల 23న నీటి సంఘాల ఎన్నికలు జరుగనున్నట్టు చెప్పారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, ఇతర శాఖల సిబ్బంది పాల్గొన్నారు

అధ్వానంగా రోడ్లు..
ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి-ఎఎస్‌పేట: మండలం ఎఎస్‌పేట ప్రధాన రహదారిలో చిన్నపాటి వర్షం పడినప్పుడు రోడ్డు మీద నిలబడి, ఆ దారిన వెళ్లేందుకు అవస్థలు పడుతున్నారనే విషయం ప్రజాశక్తి లో అధ్వానంగా రోడ్లు అనే వార్తను చూసి అధికారి వెంటనే స్పందించారు.మండల అభివృద్ధి అధికారి, పంచాయతీ సిబ్బంది, విద్యుత్ శాఖ వారి సమన్వయంతో, ఆర్ అండ్ బి వారు ఆక్రమణలు తొలగించి, జెసిబి తో కాలువలు తీసి నీటిని తొలగించారు.

చురకశ్రీకు ఘన సన్మానం

ప్రజాశక్తి-కావలి: స్థానిక వెంగళరావునగర్‌లోని శ్రీపొట్టి శ్రీరాములు మున్సిపల్ ఉన్నత పాఠశాల లో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న సయ్యద్ హయ్యాల్ హయ్యూమ్ ప్రముఖ రచయిత కవి చురకశ్రీకి శనివారం ఘనంగా సత్కారం చేశారు.ఇటీవల అక్టోబర్ 20 న హైదరాబాదులోని శ్రీపొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రాంగణంలో జరిగిన నాలుగు రాష్ట్రాల కవిసమ్మేళనంలో పరిపూర్ణ మానవుడు మహమ్మద్ స.అ.స అనే అంశంపై రచనలో ప్రతిభవం తులైన 50 మందిలో చురకశ్రీ పేరుపొందిన సయ్యద్ హయ్యాల్ హయ్యూమ్ అత్యంత ప్రతిభ కనబరిచినందుకు ప్రత్యేకంగా అభినందిస్తూ ఆహ్వానం మేరకు పోలేకపోవడంతో సంస్థ ప్రత్యేక ప్రతినిధి ద్వారా ప్రశంస పత్రం మెమోంటో శాలువ పంపారు. ఆ విషయం తెలుసుకుని పాఠశాలలో పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ వై.కల్లయ్య ఆధ్వర్యంలో బోధన సిబ్బంది సమక్షంలో 18వ వార్డు ఇన్‌ఛార్జీ శానం హరి 23వ ఇన్‌ఛార్జీలు వర్ధినేని వెంకటేశ్వర నాయుడు, అంబటి కిషోర్ సాహిత్య మిత్రులు కలిసి ఘన సన్మానం చేశారు.

సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-కావలి: కావలి ఆర్‌డిఒ ఎం.సన్నీ వంశీ కృష్ణను ఎస్. సి., ఎస్. టి.అట్రాసిటీ,విజిలెన్స్ అండ్ మానిటరింగ్ సెల్ సభ్యులు ఇసకల సాయి ప్రసాద్ శనివారం కలిసి, కావలిలో తిష్ట వేసి ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఇటీవల కాలంలో కురిసిన వర్షాలకు అట్టడుగు పేద ప్రజల నివసించే ఎస్.సి., ఎస్టి కాలనీలలో చెత్త చెదారం పేరుకు పోయి అపరి శుభ్ర వాతావరణం ఏర్పడి అక్కడ నివసించే ప్రజలకు తీవ్ర అసౌకర్యం ఏర్పడి అనారోగ్యం పాలవుతున్నారన్నారు. ముఖ్యంగా బలహీన వర్గాలకు చెందిన ప్రజలు నివసించే ప్రాంతాలలో మురుగు నీటి కాలువల లో వ్యర్థ పదార్థాలు చేరి, దోమలు, ఈగలు ఎక్కువగా ఉత్పత్తి అయి, ఆయా కాలనీలలో ఉండే ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. తమ పరిధిలోని ఎస్.సి.అండ్ ఎస్.టి కాలనీలలో నివసించే ప్రజానీకానికి పూర్తిఆరోగ్య భద్రతను కల్పించాలని ఐ.సాయి ప్రసాద్ డివిఎంసి. మెంబరు విజ్ఞప్తి చేశారు.

విద్యార్థులకు ప్రతిభాపురస్కారాలు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట: మండల పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో చదువుతున్న విద్యార్థినులు రాష్ట్రస్థాయి జిల్లా స్థాయి ఆట పోటీలలో ప్రతిభ కనబరిచిన వారికి హెడ్స్ డైరెక్టర్ ఆధ్వర్యంలో ఆ విద్యాలయం ఎస్ఓ శ్రీ లక్ష్మమ్మ అధ్యక్షతన పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలల దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా కీర్తిశేషులు వెలగపాటి శివరామయ్య ,చెన్నమ్మల జ్ఞాపకార్థం రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచినసీనియర్ ఇంటర్ చదువుతున్న స్పందన అండర్ 19 కబడ్డీ స్టేట్ లెవెల్,పి నిఖిల స్టేట్ లెవెల్ కోకో, అదేవిధంగా జిల్లాస్థాయిలో కబడ్డీ పోటీలో 9వ తరగతి చదువుతున్న డి సుమలత, లాంగ్ జంప్ హై జంప్‌లో సిహెచ్ శైలజ ఫస్ట్ ప్లేస్ సాధించారు.

సర్పంచ్, ఎంపీటీసీ, అధికారులకు శిక్షణ

ప్రజాశక్తి- వరికుంటపాడు :మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ వేణుగోపాల్ ఆధ్వర్యంలో శనివారం గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై మండల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, వి.ఓ.ఏ.లకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పేదరికం లేని మెరుగైన జీవనోపాదులు, , ఆరోగ్యం, నీటిసమృద్ధి, పరిశుభ్రమైన వాతావరణం, మౌలిక సదుపాయాలు, సామాజిక న్యాయం, సామాజిక భద్రత వంటి అంశాలపై ఆర్పీలు శివ, సురేష్ లు అవగాహన కల్పించారు. అనంతరం ఎంపిడిఓ మాట్లాడుతూ పంచాయతీ పాలనపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, పంచాయతీ అభివృద్ధి కోసం ప్రణాళికలు సిద్ధం చేసుకొని నిధులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జెడ్పీటీసీ సభ్యులు రావిళ్ల నాగేంద్ర మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, పంచాయతీ అధికారులు, సమన్వయంతో కలసికట్టుగా పనిచేయాలన్నారు.

నీటి ముంపు నుంచి టిడ్కో ఇళ్లను కాపాడండి

ప్రజాశక్తి-కావలి:కావలి పట్టణం మద్దూరుపాడులో నిర్మించిన టిడ్కో ఇళ్లను నీటి ముంపు నుండి కాపాడాలని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి అసెంబ్లీలో కోరారు. శనివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపి టిడ్కో ద్వారా మద్దూరుపాడులో 2012 ఇళ్ల నిర్మాణం జరిగాయని, మొత్తం 1309 ఇళ్లకు రిజిస్ట్రేషన్ లు జరగగా, 324 మంది ప్రస్తుతం నివసిస్తున్నారని తెలిపారు. టిడ్కో ఇళ్లకు తూర్పు వైపున ఇరిగేషన్ ట్యాంక్ ఉన్నదని, దాని ఎఫ్టిఐ లెవెల్ లోనే టిడ్కో ఇళ్ల బేస్మెంట్ కూడా వేయడం జరిగిందని తెలిపారు. ఎప్పుడైతే ట్యాంక్ లోకి నీరు చేరుతుందో ఆ సమయంలో టిడ్కో ఇళ్లలోకి నీళ్లు చేరి ముంపునకు గురిచేస్తున్నాయని తెలిపారు. పడమట వైపున ఉన్న 3 ఎకరాల్లోని వరద నీరు కూడా టిడ్కో ఇళ్లలోకి చేరి, మొత్తం గ్రౌండ్ ఫ్లోర్ ముంపునకు గురవుతుందని తెలిపారు. గ్రౌండ్ ఫ్లోర్ ఇళ్లలోని టాయిలెట్స్ లోకి నీరు చేరి ఇబ్బందులకు గురించేస్తున్నదని తెలిపారు. టిడ్కో ఇల్లు వరద ముంపునకు గురికాకుండా చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించాలని, సక్రమమైన డ్రెయినేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని కోరారు. కావలి ప్రాంత ప్రజల నుంచి టిడ్కో ఇళ్ల కోసం డిపాజిట్స్ సేకరించి ఇళ్లను ఇవ్వ లేదని, వారికి న్యాయంచేయాలని కోరారు. ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి తీర ప్రాంతంలో మార్చవలసిన విద్యుత్ తీగలను 20 సంవత్సరాలుగా మార్చలేదని, స్థానిక వాతావరణం కారణంగా తీగలు తుప్పు పట్టి, రాత్రి సమయంలో షార్టేజ్ జరుగుతూ ఇళ్ళ మీద పడుతూ ప్రమాదాలు సంభవిస్తున్నాయని తెలిపారు. వెంటనే తీగలను మార్చి ప్రమాదా లను నివారించాలని కోరారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఎ కావ్యకృష్ణారెడ్డి

ఉదయగిరికి నిధులివ్వండి

ప్రజాశక్తి-ఉదయగిరి: వెనుకబడిన మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజక వర్గ అనేక సమస్య పై శాసనసభ్యులు కాకర్ల సురేష్ తన గళం వినిపించారు. ఆర్థిక బడ్జెట్ సమావేశాలలో శనివారం ప్రశ్నోత్తరాల సమయంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని శాఖలకు సమతుల్యంగా ఉందని బడ్జెట్ పై హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఉదయగిరి సమస్యలపై తన వాణి వినిపిస్తూ గత 40 సంవత్సరాలుగా ఈ ప్రాంతం వివక్షకు గురైందని చాలా పేదరికమైన వెనకబడిన మా ప్రాంతాన్ని అన్ని విధాల అభివద్ధి చేయాలని సభ దృష్టికి తీసుకు వెళ్లారు. సోమశిల ఉత్తర కాలువ పనులు నత్తనడకన నడుస్తున్నాయని వాటిని వేగవంతం చేయవలసిన అవసరం ఉందని తెలిపారు. అదేవిధంగా ఉదయగిరి నియోజకవర్గంలోని గండిపాలెం రిజర్వాయర్‌లో గార్డును నియమించుకునే పరిస్థితిలో లేదన్నారు. వింజమూరుకు సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ అవసరమని ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు వీటిపై ప్రత్యేక దృష్టి సాధించాలని సభా ముఖంగా తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం లో ఐదు కోట్లు ఖర్చు చేయలేక ఆ పథకాన్ని నిర్వీర్యం చేశారని తెలిపారు. ఆ పథకాన్ని అందుబాటులోనికి తీసుకొని వచ్చి ప్రజలకు సురక్షిత మంచినీటిని అందించాలని ప్రస్తావించారు. అదేవిధంగా నందవరం నుండి ఉదయగిరి వరకు రోడ్డు అద్వానంగా ఉందని ఆ రోడ్డు ఏర్పాటు చేయాలన్నారు. వెనకబడిన మెట్ట ప్రాంతంలో వ్యవసాయంపై ఆధారపడి ఈ ప్రాంత ప్రజలు జీవనం సాగిస్తున్నారని వారి కోసం కోల్డ్ స్టోరేజ్ (గిడ్డంగులు) నిర్మించాలని సభ అధ్యక్షులు ద్వారా తెలియజేశారు. దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి నంద మూరి తారక రామారావు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వల్ల విద్య ఐటి రంగం అభివృద్ధి చెందిందన్నారు.

చికిత్సపొందుతూ కాంట్రాక్టు కార్మికుడు మృతి

ప్రజాశక్తి-ముత్తుకూరు

రోడ్డు ప్రమాదంలో కాంట్రాక్టు కార్మికుడు మృతిచెందాడు. కుటుంబ సభ్యుల సమాచారం మేరకు.. ఎపి జెన్కోలోని సింగు సులోచన కంపెనీలో కాంట్రాక్టు కార్మికుడిగా పనిచేస్తున్నాడు. ఆగస్టు 29వ తేదీ పల్లికొండ నీలకంఠరావు (36)విధులు నిర్వహిస్తూ డ్యూటీ ముగించుకొని బైక్‌పై వెళుతుండగా అదుపు తప్పి కింద పడ్డాడు. దీంతో తలకు తీవ్రమైన గాయాలయ్యాయి. వెంటనే చెన్నయ్‌కు తరలించారు. అక్కడి చికిత్స పొందుతూ పల్లికొండ నీలకంఠ రావు(36)మతి శుక్రవారం రాత్రి మృతిచెందాడు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు. వారి కుటుంబ సభ్యులకు ఎపి జెన్కో యాజమాన్యం వారు స్పందించి మృతునికి రావాల్సిన వన్నీ కుటుంబ సభ్యులకు అందజేయాలని

కొనసాగుతున్న గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి-ఆత్మకూరు

అర్బన్: ఆత్మకూరు శాఖా గ్రంథాలయంలో 57వ గ్రంథాలయ వారోత్సవాలు కొనసాగు తున్నాయి. శనివారం వారోత్సవాలలో భాగంగా గ్రంథాలయ ఉద్యమంలో కృషి చేసిన మహనీ యులు అయ్యంకి వెంకటరమణయ్య, గాడిచర్ల హరిసర్వోత్తమరావు, పాతూరి నాగభూషణం, ఎస్ఆర్ రంగనాధన్ తదితరుల గురించి వారి సేవలను గురించి విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. విశ్రాంత లైబ్రేరియన్ ఏ గోవింద్ రెడ్డి మాట్లాడారు.

యుటిఎఫ్ మహాసభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-ఉదయగిరి: మండల ఉపాధ్యాయ మిత్రులు పాల్గొని జరుగు మహాసభను జయప్రదం చేయాలని అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు భోగ్యం శ్రీనివాసులు, గొడ్లవేటి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీతారామపురం మండల మహాసభ ఆదివారం ఉదయం జెడ్‌పి హైస్కూల్ లో జరుగునని తెలిపారు. ఈ మహాసభకు యుటిఎఫ్ మండల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని సభను జయప్రదం చేయాలని కోరారు.కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎడమ తిరుపతయ్య, గౌరవాధ్యక్షులు గాజుల తుజాని, పిసిఎం కొండయ్య, పేరాల శ్రీనివాసులు, ఆనందీశ్వరయ్య, మహేష్, సురేష్, నరసింహారాజు, లక్ష్మయ్య, బాలగురవయ్య పాల్గొన్నారు.

సిబ్బందికి శిక్షణ తరగతులు

ప్రజాశక్తి-సంగం: స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో తహశీల్దార్ సోమ్లా నాయక్ సాగునీటి సంఘం ఎన్నికలపై పిఒ, ఎపిఒలకు శిక్షణ తరగతులు నిర్వహించారు.పోలింగ్ కేంద్రాల్లో తీసుకోవాల్సిన విధి విధానాలపై వారికి అవగాహన కల్పించారు.ఎన్నికలను పటిష్టంగా నిర్వహించాలని సూచించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ మండలం లో నాలుగు మైనర్ సాగునీటి సంఘాలు,రెండు మెజర్ సాగునీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. దీనికి సంబంధించి ఓటర్ల జాబితా విడుదల చేశామని చెప్పారు. ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమం లో అనంతసాగరం ఇరిగేషన్ జే ఈ లీలా కుమారి, సంగం జేఈ వినయ్ పాల్గొన్నారు.

ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి-అనంతసాగరం: మండల కేంద్రంలోని గ్రంథాలయంలో జరుగుతున్న 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల మూడవరోజు కార్యక్రమానికి అనంతసాగరం ఎంఇఒ 2 కే ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని గ్రంథాలయ ఉద్యమ నాయకులైన అయ్యంకి వెంకటరమణయ్య ఎస్సార్ రంగనాథన్ల చిత్రపటాలకు పూలమాలలు వేసి ప్రారంభించారు.కార్యక్రమంలో తెలుగు పండిట్ మహమ్మద్ భాష వికాస్ హై స్కూల్ ఉపాధ్యాయులు వెంకటరమణ జెడ్.పి.హెచ్.ఎస్ సైన్స్ ఉపాధ్యాయురాలు సులోచన, బీసీ హాస్టల్ వార్డెన్ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు. ముఖ్య అతిథి ఎంఈఓ 2 ను గ్రంథాలయం శాఖ తరపున గ్రంథ భాండాగారి సన్మానించారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

ప్రజాశక్తి-మర్రిపాడు:జాతీయ రహదారులపై ప్రమాదాల నివారణకు డిటిసి, ఆత్మకూరు డిఎస్‌పి ఆత్మకూరు, సంగం సిఐలు సంగం, ఆత్మకూరు, మర్రిపాడు, ఎస్సైలను ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం నేషనల్ హైవే టీమ్ సభ్యులను ఏర్పాటు చేసిందని ఆత్మకూరు మోటార్ వాహనాల తనిఖీ అధికారి రాములు తెలియజేశారు.కలెక్టర్ ఆధ్వర్యంలో గత నెలలో రోడ్డు ప్రమాదాల నివారణపై సమావేశం జరిగిందని అందులో కొన్ని అంశాలను వాహనదారులకు తెలియజేశారు. బుచ్చి దగ్గర నుండి కృష్ణాపురం జాతీయ రహదారి వరకు ఎన్నిప్రమాదాలు జరుగుతున్నాయి, వాటిని నివారించడానికి ఏమి చర్యలు తీసుకోవాలో వివరించారు.

విద్యార్థులకు హెల్త్ కార్డులు పంపిణీ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ :మండలంలోని వెన్నవాడ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వైద్యసిబ్బంది ఆరోగ్య పరీక్షలు నిర్వహించి హెల్త్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిహెచ్ఎ సుప్రియ మాట్లాడుతూ పాఠశాల పిల్లలో సానుకూల ఆరోగ్యాన్ని ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ముఖ్య లక్ష్యమన్నారు. ఇది వ్యాధుల నివారణ, ప్రారంభ రోగ నివారణ చికిత్స, లోపాలను అనుసరించడంపై దృష్టి సారిస్తుందన్నారు. ప్రతి బుధ, శనివారాలాల్లో పాఠశాల విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కలిశెట్టి రవీంద్రకుమార్, ఉపాధ్యాయులు ఆర్ జీవని, కృష్ణారెడ్డి, భూదేవి, తదితరులు పాల్గొన్నారు.

పాలెం డాక్యుమెంట్లు పోయినవి

నా క్లైంట్ అయిన శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, వలేటివారిపాలెం మండలం, నూకవరం గ్రామ నివాసి **మల్లెబోయిన రామారావు,** తండ్రి **నరసింహంకు** చెందిన పొలం డాక్యుమెంట్లు పోయినవి. **458/2007, 459/2007, 491/2007 నెంబర్లకు** చెందిన పొలం ఒరిజినల్ డాక్యుమెంట్లు నూకవరం నుండి మండల కేంద్రమైన వలేటివారి పాలెంకు ఆటోలో వెళుతుండగా పోయినవి.దొరికిన వారు ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు
జె. రాజేంద్రబాబు,
అడ్వకేట్, కందుకూరు.
సెల్ నెం: **98489 15273**

In the Court of the Principal Senior Civil Judge: Nellore
I.P.No. 55 / 2024

Kovalam Subrahmanyam - Petitioner
Vs
1. Raju Dewasi Malagi @ Kajoram Devasi, S/o Malaji ,
2. Lalith Devasi, S/o Bhabutajim
3. Ramanjanayalu Vurimi, S/o Vurimi Veeraiah, - Respondents

జనరల్ నోటీసు

పై నెంబరున పిటీషనరు తనని ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుతూ పై తెలిపిన కోర్టులో ఐ.పి.నెం.55/2024ను దాఖలు చేసియున్నందున, సదరు ఐ.పి.పై ఎవ్వరికైనను ఆక్షేపణలు ఉన్న యెడల **తే24-12-2024దిన ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకో వలసినదిగా యిందుమూలంగా యావన్మందికి తెలియ జేయడమైనది.

P.V.Sudheer Kumar
P.Riyaz Khan
Sk.Khaleel Basha
పిటీషనరు తరపు అడ్వకేట్స్, నెల్లూరు.
సెల్: **9701923246**

In the Court of the III Addl. District Judge : Nellore
E.P.No. 935 / 2022
Arbitration Case No. 488 / 2021
M/s. Shriram City Union Finance Ltd., having its Branch Office at Kavali, Rep. by its GPA. Sri **K Phani Kumar** ... Award - Holder
Vs
1. **Bhagyalakshmi Areti**
2. **Areti Srinivasulu**
3. **Areti Venkata Krishnaiah** ... J.Drs

వేలం ప్రకటన

పై నెంబరున అవార్డు హోల్డర్ డిక్రీ బాకీ రాబట్టుకొనుటకు 2వ జెడిఆర్ తాలూకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని **తే28-11-2024 దిన ఉదయం 10.30 గంటల** నుండి సాయంత్రం 5 గంటల లోపల పై తెలిపిన కోర్టులో బహిరంగ వేలం పాట జరుపబడును. కావున పాట దారులు ఎవ్వరైనా వేలం పాటలో పాల్గొని పాట పాడుకొనవచ్చును.

SCHEDULE

SPSR Nellore District, Kavali Registration District, Kavali Sub- Registration District, Kavali Mandal, Musunuru Grama Panchayath, western side to Railway Track Musunuru Village Patta No.100, Sy No.840/1-1 an extent of Ac. 2.50 cents and in Sy.No.827/2 an extent of 2.27 cents total an extent of Ac 4.77 Cents of land laid out into plots, Plot No.47 admeasuring to an extent of 30 ankanams or 240 Sq yds of vacant site **bounded by : East :** Plot No.52, 40.3 ft, **West :** Road 39.9 ft, **North:** Plot No.46, 54.0 ft, **South:** Plot No.48, 54.0 ft, Within these an extent of 30 ankanams or 240 sq.yds of vacant site with all easementary rights and appurtenant therein
DHR Value of **Rs.27,00,000 /-**
Field Assistant Value of **Rs.24,00,000 /-**
Market Value of **Rs.13,20,000 /-**

Sk.Abdul Samath, B.Com., B.L.,
అవార్డు హోల్డర్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

IN THE COURT OF PRINCIPAL DISTRICT COURT AT TIRUVALLUR
I.A. No.2/2024 in MCOP NO.200 OF 2019
Smt.Dhara Rajeswari and 3 others ...Petitioners
VS
Mr. Gaja Lakshmi, W/o. Ravi kumar ... Respondents

To:
Mr. Gaja Lakshmi, W/o. Ravikumar, Juvvala Palem- Naidupet, Nellore, Andhra Pradesh-524 126.
Sir,
Please take notice that the petitioner has filed above Hindu marriage original petition for seeking of divorce against you, you are intentionally evading to receive the notice through process of court. if you have any objection you may appear before this Hon'ble Court **at 10.30 am on 06.12.2024** either in person or through an advocate and file your objection if you fail to do so the matter will be decided expert.
// By Court Order //

T. JAYACHANDRAN
Counsel for Petitioner
Advocate, Thiruvallur.
Cell : 97373 19194

IN THE COURT OF PRINCIPAL DISTRICT COURT AT TIRUVALLUR
I.A. No.4/2024 in MCOP NO.200 OF 2019
Smt.Dhara Rajeswari and 3 others ...Petitioners
VS
Mr. Gaja Lakshmi, W/o. Ravi kumar ... Respondents

To:
Mr. Gaja Lakshmi, W/o. Ravikumar, Juvvala Palem- Naidupet, Nellore, Andhra Pradesh-524 126.
Sir,
Please take notice that the petitioner has filed above Hindu marriage original petition for seeking of divorce against you, you are intentionally evading to receive the notice through process of court. if you have any objection you may appear before this Hon'ble Court **at 10.30 am on 06.12.2024** either in person or through an advocate and file your objection if you fail to do so the matter will be decided expert.
// By Court Order //

T. JAYACHANDRAN
Counsel for Petitioner
Advocate, Thiruvallur.
Cell : 97373 19194

ప్రజాసమస్యలకు హామీ..

వీక్షణం

ప్రజాశక్తి-నెల్లూరు :వారం రోజులపాటు సిపిఎం ప్రజా పోరు కార్యక్రమాన్ని నిర్వహించింది.ధర్నా కార్యక్రమాలు నిర్వహించారు. అందులో వచ్చిన సమస్యల పరిష్కారానికి అధికారులు హామీలిచ్చారు. రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం పాలన ప్రారంభించి ఐదు నెలలు పూర్తి కావస్తున్న తరుణంలో ఎన్నికల సమయంలో ప్రజలకు చేసిన హామీలు పూర్తి స్థాయిలో అమలుకు నోచుకోకపోవడంతో భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు ప్రజా సమస్యల పరిష్కారానికి చేపట్టిన ప్రజా పోరు కార్యక్రమం పట్ల ప్రజల నుంచి విశేష స్పందన వచ్చింది.

ఈ నెల 9వ తేది నుంచి 14వ తేది వరకు నగర, రూరల్ నియోజకవర్గాల పరిధిలో సిపిఎం శ్రేణులు ప్రజలను కలిసి వారి సమస్యలను గుర్తించి, వాటిని నివేదిక రూపంలో జిల్లా అధికారయంత్రాంగానికి అందజేసి పరిష్కరించాలని కోరుతూ కలెక్టరేట్ ఎదుట మహా ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ ప్రజా పోరు కార్యక్రమం ప్రారంభించిన నాటి నుంచి చివరి వరకు వర్షం వెంటాడుతున్నా,ఏ మాత్రం పట్టించుకోకుండా ప్రజలను సిపిఎం శ్రేణులు నేరుగా కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. విద్యుత్తు సంస్కరణల పేరుతో ట్రూ అప్ ఛార్జీలు భారీగా విధించి ప్రజలపై ఆర్థిక భారాలు మోపడమే కాకుండా స్మార్ట్ మీటర్లు బిగించే ఆలోచన ప్రభుత్వం విరమించుకోవాలని ప్రజలు, ప్రజాసంఘాలు నిరసన కార్యక్రమాలు చేపట్టాయి. అంగన్‌వాడీలు తమ న్యాయమైన సమస్యలకు పరిష్కారం చూపాలంటూ గత ప్రభుత్వ హయాంలో ధర్నాచేసిన సమయంలో అప్పటి ప్రభుత్వం చేసిన హామీలను (జీవోలను) వెంటనే విడుదల చేయాలంటూ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట జోరు వానను సైతం అంగన్‌వాడీలు లెక్కచేయకుండా నిరసన ధర్నా చేపట్టారు. గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలల్లో ఔట్‌సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను రాష్ట్ర ప్రభుత్వం పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ నగరంలోని ఐటిడిఏ కార్యాలయం ఎదుట టీచర్లు నిరసన ధర్నా కార్యక్రమం చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇచ్చిన పిలుపులో భాగంగా జిల్లాలో గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉపాధ్యాయులు తమను పర్మినెంట్ చేయాలని , సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని,రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిస్తున్న మెగా డీఎస్సీలో గిరిజన గురుకులంలోని టీచర్ పోస్టులను మినహాయించాలని డిమాండ్ చేస్తూ విధులను బహిష్కరించారు. జోరు వానలో సైతం ఉపాధ్యాయులు తమ నిరసన ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారుశనివారం నాటికి ఈ ధర్నా 12వ రోజుకు చేరుకుంది. స్థానికులు చేస్తున్న నిరసన కార్యక్రమానికి హాజరైన డివైఎఫ్ఐ, ఆవాజ్ ప్రజా సంఘాలు మద్దతు తెలిపాయి.

ఽతాంగ సమస్యలకు ప్రభుత్వం పరిష్కారం చూపించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 26వ తేదీన కలెక్టరేట్ ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించతలపెట్టినట్లు కేంద్ర కార్మిక సంఘాల ఐక్యవేదిక జిల్లా కమిటీ పిలుపు నిచ్చింది. నగరంలోని డాక్టర్ శేషారెడ్డి విజ్ఞాన్ కేంద్రంలో సంయుక్త కిసాన్ మోర్చా పిలుపుమేరకు కేంద్ర కార్మిక సంఘాల ఐక్యవేదిక జిల్లా కమిటీ జిల్లా ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి రైతు సంఘం సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ డాక్టరు ఎం.ఎస్ స్వామినాథన్ రైతు కమిషన్ సిఫార్సు చేసిన విధంగా రైతాంగానికి సమగ్ర పంటల ఉత్పత్తి వ్యయానికి 50 శాతం కలిపి పండించిన పంటకు మద్దతు ధర చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు ఒక్క పర్యాయం పంట రుణాల బకాయిలను మాఫీ చేయాలని, రైతుల ఆత్మహత్యల నివారణకై కేరళ రాష్ట్రంలోవలే రైతు ఋణ ఉపశమన చట్టం' ను పార్లమెంటులో ఆమోదించి అన్నీ రాష్ట్రాలలో అమలు చేయాలన్నారు. రైతులు, వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం చేసి నెలకు రూ.10 వేలు పెన్షన్ సౌకర్యంను వర్తింపచేయాలన్నారు. కౌలు రైతుల చట్టంలో భూ యజమాని సంతకం ఉండాలన్న నిబంధనను తొలగించి రుణసదుపాయం కల్పించాలన్నారు.

ఎఎస్‌పేటలో పొలం పిలుస్తోంది

ప్రజాశక్తి-ఎఎస్‌పేట: మండల పరిధిలోని జమ్మవరం, ఎఎస్‌పేట గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి టి రజిని ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ఆత్మకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు దేవసేనమ్మ పాల్గొని మాట్లాడారు.

మహారాజశ్రీ గూడూరు 7వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
O.S.No. 5/2020

1. వేమారెడ్డి శ్రీధర్ రెడ్డి & వగైరాలు - వాదులు
Vs
1. వేమారెడ్డి ఇందిరమ్మ (Died)
2. యరాటపల్లి జానకి రామ్ రెడ్డి & వగైరాలు - ప్రతివాది

నోటీసు

To,
R7/D7. **గుణపాటి మనోహర్ రెడ్డి,** తండ్రి **రామచంద్రా రెడ్డి,** డోర్ నెం.25-2-1054, పోలీసు కాలనీ, నెల్లూరు సిటీ - 4, యస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా.
R26/D26. **సిరసనంబేటి సుధా మాధవి,** భర్త **మధుసూధన్ రెడ్డి,** డోర్ నెం.15-138, ఆర్ఆర్ స్ట్రీట్, నెల్లూరు టౌన్, యస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా.
R27/D27. **ముకుందాల ఆదిశేషమ్మ,** భర్త **ఆనంద రావు,** R/o లక్ష్మీపురం, స్టోన్‌హౌస్‌పేట, నెల్లూరు టౌన్, యస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా.
R28/D28. **ఉడల్లి సుబ్బనరసు,** తండ్రి **క్రిష్ణయ్య,** R/o డోర్ నెం.14-193, కాపు వీధి, నెల్లూరు టౌన్, యస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా.
R33/D33. **మేకల ముత్యాలయ్య,** తండ్రి **సుబ్బయ్య,** R/o కొత్త కోడూరు గ్రామం, టి.పి. గూడూరు మండలం, యస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా.
R39/D39. **సిరసనంబేటి మధుసూధన్ రెడ్డి,** తండ్రి **పిచ్చిరెడ్డి,** R/o డోర్ నెం.15-138, ఆర్ఆర్ స్ట్రీట్, నెల్లూరు టౌన్, యస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా.
R52/D52. **ముత్తాయల కామాక్షమ్మ,** భర్త లేట్ **కనకయ్య,** R/o వెంకన్నపాళెం గ్రామం, ముత్తుకూరు మండలం, యస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా.
R53/D53. **మేకల సుబ్బయ్య,** తండ్రి **సుబ్రహ్మణ్యం,** R/o కొత్తకోడూరు గ్రామం, టి.పి. గూడూరు మండలం, యస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా.
R54/D54. **కొల్లంగారి పోలయ్య,** తండ్రి **చిన్న బేతాలయ్య,** కొత్తకోడూరు గ్రామం, టి.పి. గూడూరు మండలం, యస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా.
R65. **పలిచూరి వేణుగోపాల్ రెడ్డి,** తండ్రి లేట్ **శివారెడ్డి,** R/o రవీంద్రానగర్, నెల్లూరు సిటీ, యస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా.

ఇందుమూలంగా తెలియజేయడం ఏమనగా పై నెంబరు దావా I.A.74/2022, I.A.77/2022, I.A.78/2022, I.A.81/2022, ల నందు గౌరవనీయులైన 7వ అదనపు జిల్లా జడ్జి కోర్టు వారు మీకు దావా సమను నోటీసును **తే20-12-2024ది** న వాయిదా వేసియున్నది కావున ఎట్టి అభ్యంతరములు ఉన్నయెడల పై తెలిపిన కోర్టు నందు **తే20-12-2024ది** న **ఉదయం 10.30 గంటలకు** స్వయంగా గానీ వకీలు ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల ఎటువంటి అభ్యంతరములు లేనట్లుగా భావించి మీ పరోక్షమున తీర్మానించబడును.

ఆర్.సత్యనారాయణ, నెల్లూరు.
బి.బాలప్రదీప్, కోట.
వాదితరపు న్యాయవాదులు

IN THE COURT OF THE III ADDITIONAL DISTRICT JUDGE : NELLORE
E.P. No. 716 /2023
O.S. No. 16 /2020

PADIMARRI SRINIVASULU - Decree Holder /Plaintiff
Vs.
VAYUGUNDLA RAJESH - Judgment debtor /Defendant

వేలం ప్రకటన

పై నెంబరున డిక్రీ హోల్డర్ డిక్రీ బాకీ రాబట్టు కొనుటకు జె.డి.ఆర్ తాలూకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తులను **తే02-12-2024ది** న **ఉదయం 10.30 గంటల** నుండి **సాయంత్రం 5 గంటల** లోపల పై తెలిపిన కోర్టులో బహిరంగ వేలం పాట జరుపబడును. కావున పాట దారులు ఎవ్వరైనా వేలం పాటలో పాల్గొని పాట పాడుకొనవచ్చును.

SCHEDULE OF PROPERTY

Item No.1: SPSR Nellore District Registration-Stonehousepet Sub -Registry- Nellore Municipal Corporation Limits, Chinthareedy Palem Area, bearing Patta No.297,survey No.247/4 an extent of AC.2-54 cents in it Ac.1-50 cents survey No's, 245,246,247,249 an extent of Ac.1-53 cents in it western portion Ac.0-53 cents and Survey No.246 Ac. 2-18 cent, Survey No.247 Ac.3-69 cents in total Ac 5-87 cents in it Ac. 1-00 cents eastern Donpu Ac .0-50 cents in total Ac 2-53 cents in it Ac.2-25 cents of land converted into House Plots vide L.P.No. 8/2012/Nellore by D.T.C.P named as Sri Vijaya Lakshmi Garden City, in plot bearing No.04 in an extent of 33.33 ankanams or 266.666 sq. Yards of vacant site, bounded with: **East:** Plot No. 07 and its measurements 40'-00", **South:** Plot No. 05 and its measurements 60'-00", **West:** 30 feet width Layout Road. Its measurements 40'-00", **North:** Plot No. 03 measurements 60'-00", Within these boundaries 33.33 ankanams or 266.666 sq yards of vacant site with all easement rights.
Iteam No.2: Ditto - Ditto- Land converted into House Plots vide L. P.No. 8/2012/Nellore by D.T.C.P. named as Sri Vijaya Lakshmi Garden City, in it plot bearing No. 10 in an extent of 33.33 ankanams or 266.66 Sq. yards of vacant site, bounded with: **East:** plot No. 13 site. Its measurements 40'-00" **South:** plot No.11 site. Its measurements 60'-00", **West:** 33 feet width Layout Road. Its measurements 40'-00", **North:** plot No. 09 site. Its measurements 60'-00, Within these boundaries 33.33 ankanams or 266.666sq . yards of vacant site with all easement rights.
Item No.3: Ditto - Ditto- Land converted in to House plots vide L.P.No. 8/2012/Nellore by D.T.C.P. Named SRI VIJAIYA LAKSHMIL GARDEN CITY, in its Plot bearing No. 05 in an excent of 33.33 ankanams or 266.666sq Yards vacant site, bounded by: **East:** Plot No. 08 site its measurements 40'-00", **South:** Akki Venkata Subba Reddy and other site. It measurements 60'-00", **West:** 33 feer width Layout Road . its measurements 40'-00", **North:** Plot No. 04 site. its measurements 60'-00". Within these boundaries 33.33 or 266.666 sq yards of vacant site with all easement rights.
Item No.4 : Ditto- Ditto- Land converted in to House plots vide L.P.No. 8/2012/Nellore by D.T.C.P. Named SRI VIJAIYA LAKSHMIL GARDEN CITY, in it plot bearing No. 01 in an excent of 33.33 ankanams or 266.666sq Yards vacant site, bounded with: **East:** Plot No. 02 site . its measurements 40'-00", **South:** 33 feet width Layout Road . its measurements 40'-00"., **West:** 33 feet width Layout Road . its measurements 40'-00", **North:** Akki Venkata Subba Reddy and other site. It measurements 60'-00". Within these boundaries 33.33 or 266.666 sq Yards of vacant site with all easement rights. Total four items site equal to 133.33 Ankanams or 1066.666 SqYards of vacant site with all its easements right.
Item No.5 : Ditto- Ditto- Land converted in to House plots vide L.P.No. 8/2012/Nellore by D.T.C.P. Named SRI VIJAIYA LAKSHMIL GARDEN CITY, in it Plot bearing No. 24 in an extent of 33.33 ankanams or 266.666 sqyards and Plot bearing No. 25 in an excent of 33.33 ankanams or 266.666sq Yards in total 66.666 ankanams of vacant site, bounded with: **East:** 33 feet width Layout Road and its measurements 80'-00", **South:** Akki Venkata Subba Reddy and other site. It measurements 60'-00", **West:** Plot No.20,21 and its measurements 60-00", **North:** Plot No.23 and its measurements 60-00". Within these boundaries 66.666 ankanams of vacant site with all easement rights.

Field Assistant Value for Item No.'s 1 to 5 : **Rs.60,00,000 /-**
Market Value for Item No.'s 1 to 5 : **Rs.39,99,990 /-**

గుమ్మడి స్టాలిన్ బాబు, ఎం.కాం., ఎల్.ఎల్.ఎం.,
డిక్రీ హోల్డర్ తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **94942 88205**